TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 76 | ఆదివారం 03-11-2024 | పేజీలు : 5 | వెల :4/-

# యూనివర్శిటీల్లో ప్రక్షాళన జరగాల్సిందే

## - సీఎం రేవంత్

- వైస్ ఛాన్సలర్లకు రేవంత్ టాస్క్
- డియర్ ప్రధాని మోదీ గారూ... మేమేం చేశామో చూడండి: సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్
- కాంగ్రెస్ ప్రభుత్వాలపై ప్రధాని మోదీ విమర్శలు
- తమ ప్రభుత్వంపై మీరు చేసిన విమర్శలు సరికాదన్న సీఎం

**హైదరాబాద్:** రాష్ట్రంలోని యూనివర్సిటీలను నూటికి నూరు శాతం ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఉన్నత విద్యకు సంబంధించి గడిచిన పదేండ్లలో దెబ్బతిన్న వ్యవస్థలను తిరిగి పునరుద్ధరించాలని ఆయన అభిలషించారు.. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉన్నత విద్యా మండలి చైర్మన్ తో పాటు అన్ని యూనివర్సిటీల వైస్ చాన్సలర్లు ముఖ్యమంత్రి తో జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాద పూర్వకంగా ఇవాళ భేటీ అయ్యారు.




ఈ సందర్భంగా విద్యామండలి, వీసీలకు సీఎం దిశానిర్దేశం చేశారు. కొంతకాలంగా యూనివర్సిటీల పట్ల విశ్వాసం సన్నగిల్లిందని, తిరిగి వర్సిటీల గౌరవం పెంచే దిశగా పని చేయాలని వీసీలను కోరారు. యూనివర్సిటీలను 100శాతం ప్రక్షాళన చేయాలని, ఆ దిశగా దృష్టి సారించాలన్నారు. గతంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లను విద్యార్థులు ఏళ్ల తరబడి గుర్తు పెట్టుకునేవాళ్లని, అయితే ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు రేవంత్..యూనివర్సిటీ ప్రస్తుత పరిస్థితులపై సమగ్ర అధ్యయనం చేసి ప్రమాణాలను పెంచే చర్యలు మొదలు పెట్టాలని కోరారు. అవసరమైతే కన్సల్టెన్సీలను ఏర్పాటు చేసుకొని నివేదిక తయారు చేసుకోవాలన్నారు. వ్యవస్థల పునరుద్ధరణకు ఏం చేయాలో అధ్యయనం చేయాలన్నారు.. విద్యార్థులకు ఉపాది లభించే విధంగా విద్యావిధానంలో మార్పులు తీసుకురావాలసిన అవసరం ఉందని తన మనసులోని మాటను చెప్పారు%ొ% స్కిల్స్ అభివృద్ధి చేసుకునేలా విద్యా బోధనల ఉండాలని సూచించారు.%మంచి పని చేయడానికి వైస్ ఛాన్సలర్లకి స్వేచ్ఛ ఉంటుందని అదేవిధంగా ప్రభుత్వ సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు%ొ% తప్పు జరిగితే ఆశ్చర్యకరమైన నిర్ణయాలు తీసుకునేందకు

మిగతా 2లో

# సంక్రాంతి లోపు రోడ్లపై గుంతలను పూడ్చేస్తాం..

- నక్కపల్లి వద్ద స్టీల్ ప్లాంట్ చంద్రబాబు
- రూ.70వేల కోట్లతో నిర్మాణంముందుకొచ్చినల ఆర్సెలార్ మిట్టల్ స్టీల్స్
- 2029 నాటికి లనిర్మాణం పూర్తి
- దీని ద్వారా 25వేల మందికి ఉపాధి



**అమరావతి:** నక్కపల్లి వద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు.. ఈ ప్లాంట్ నిర్మించేందుకు పెట్టుబడిదారులు ముందుకొచ్చారని చెప్పారు.. రూ.70వేల కోట్లతో నక్కపల్లి వద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అవుతుందని,. అక్కడ ఒక పెద్ద సిటీనే డెవలప్ అవ్వబోతుందని వెల్లడించారు.నక్కపల్లిలో ఈరోజు జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ%ొ% ఈ స్టీల్ ప్లాంట్ ప్రకటన చేశారు.. ఇదిలా ఉండగా, ఆర్సెలార్ మిట్టల్ స్టీల్స్, జపాన్‌కు చెందిన నిప్పన్ స్టీల్స్ కలిసి రాష్ట్రంలో రూ.70,000 కోట్ల పెట్టుబడితో అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేశాయి. అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద బల్క్ డ్రగ్ పార్క్ కోసం గతంలోనే రాష్ట్ర ప్రభుత్వం 2,200 ఎకరాలు భూసేకరణ చేసిందన్నారు. ఆ భూమిని తమకు కేటాయించాలని ఆ రెండు కంపెనీలు విజ్ఞప్తి చేయగా సీఎం చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి వారికి ఓకే చెప్పారు. భూమి అందుబాటులో ఉంటే వెంటనే ప్లాంట్ నిర్మాణ పనులు ప్రారంభించి 2029 జనవరి నాటికి మొదటి దశ నిర్మాణ పనులు పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభించగలమని తెలిపాయి.ఈ ప్లాంట్ నిర్మాణ పనుల ద్వారానే 25,000 మందికి ఉద్యోగాలు, ఉపాధి లభిస్తుందని, ప్లాంట్‌లో ఉత్పత్తి ప్రారంభిస్తే 20,000 మందికి ఉద్యోగాలు లభిస్తాయని మిట్టల్ స్టీల్స్ తెలిపింది. మొదటి దశలోనే రూ.70,000 కోట్లు పెట్టుబడి ఇన్ని వేలమందికి ఉద్యోగాలు, ఉపాధి కల్పించేందుకు అవకాశం ఉండటంతో చంద్రబాబు నాయుడు వాటికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.మొదటి దశ ప్లాంట్‌లో ఏడాదికి 7.3 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి సామర్థ్యంతో నిర్మించాలని ఆ రెండు సంస్థలు ప్రతిపాదించాయి. ఈ కొత్త స్టీల్ ప్లాంట్‌కి ఒడిశా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుంచి ముడి ఇనుము సరఫరా చేసుకునేందుకు ఏర్పాట్లు

మిగతా 2లో

# డిసెంబర్‌లో తెలంగాణ సర్పంచ్ ఎన్నికలు



హైదరాబాద్: తెలంగాణలో త్వరలో సర్పంచ్ ఎన్నికలు జరుగుతాయి. పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.2024 డిసెంబర్ నెలలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడానికి ముహూర్తం పెట్టేశారు. ఈ విషయాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 2025 జనవరి కల్లా కొత్త సర్పంచ్ లు ఆయా గ్రామాలకు వస్తారని మీడియా చిట్ చాట్ లో ఆయన వెల్లడించారు. సర్పంచ్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసుకున్నారు.

# తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులు

## కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు

- ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నిస్తే కేసులు పెడతారన్న మాజీ మంత్రి
- పోరాటం తెలంగాణకు కొత్తకాదని.. ఈ మట్టి పొత్తిళ్లలోనే పోరాటం ఉందన్న కేటీఆర్



**హైదరాబాద్:** కేసీఆఆర్ ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన స్కీములను స్కాములని దుష్ప్రచారం చేసిన దుర్మార్గులు ఇకనైనా తీరు మార్చుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గత పదేండ్లలో తెలంగాణలో వేల కోట్ల అభివృద్ధి జరిగిందని కేంద్రం ప్రకటించిన లెక్కలను చూసైనా బుద్ధి తెచ్చుకోవాలని శనివారం ట్విట్టర్ వేదికగా చురకలంటించారు. కళ్లముందు ఆవిష్కృతమైన ఈ అద్భుతాలను చూసి ఇప్పటికైనా మారాలని అన్నారు. పంటల దిగుబడిలోనే కాదు, పశు సంపదలోనూ గత పదేండ్లు పండగేనని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. కులవృత్తులకూ కేసీఆర్ కొండంత అండగా నిలవడంతోనే పశు సంపదలో గణనీయ వృద్ధి సాధించని

మిగతా 2లో

# అక్రమ కేసులకు, బెదిరింపులకు భయపడం



- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎంతో చేశామని రేవంత్ రెడ్డి ట్వీట్
- నియామకాలు సహా అన్నీ కేసీఆర్ చేసినవేనని హరీశ్ రావు కౌంటర్
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలు కూడా అమలు చేయలేదని ఆగ్రహం

**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మరోసారి మండిపడ్డారు. అక్రమ కేసులకు, బెదిరింపులకు బిఆర్ఎస్ భయపడదన్నారు. మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, పార్టీ నేతలపై పెట్టిన అక్రమ కేసులను తీవ్రంగా ఖండిస్తున్నామని హరీష్ రావు అన్నారు. పేదల ఇళ్లు ఎందుకు కూలగొట్టారని ప్రశ్నించినందుకు కేసులు పెడతారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం తగదని హెచ్చరించారు. ప్రజాసమస్యలపై పోరాడుతున్న వారి గొంతు నొక్కడమేనా ప్రజాపాలన? అంటే అని నిలదీశారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ప్రజల తరపున నిలదీస్తూనే ఉంటామని, బిఆర్ఎస్ నేతలపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలో ఎంతో చేశామని ప్రధాని నరేంద్రమోదీకి సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. ఈ ట్వీట్‌పై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు కూడా ముఖ్యమంత్రి స్పందించారు. "ఇవి నిజం కాదా" అంటూ బీఆర్ఎస్ హయాంలో ఇవి చేశామంటూ అభివృద్ధి, సంక్షేమ పనులకు సంబంధించి పలు అంశాలను పొందుపరిచారు.బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్లలో 1,61,000

మిగతా 2లో

# బీజేపీలో దక్కుతున్న గౌరవం ఏమిటో మహేశ్వర్ రెడ్డి ఆలోచించాలి




- బీజేపీలో దక్కుతున్న గౌరవం ఏమిటో మహేశ్వర్ రెడ్డి ఆలోచించాలి... కనీసం కుర్చీలేదు: టీపీసీసీ చీఫ్
- కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రజాస్వామిక స్వేచ్ఛ ఏ పార్టీలోనూ లేదన్న టీపీసీసీ చీఫ్
- మోదీ వాస్తవాలను తెలుసుకోకుండా విమర్శలు చేస్తారని ఆగ్రహం

2లో

# తెలంగాణపై కేంద్రంది అంతా వివక్షే..



- తుపాన్ తో రాష్ట్రానికి వేల కోట్లు నష్టం
- కేంద్రం మాత్రం రూ.400 కోట్లు ముష్టి విదిల్చింది
- ఇద్దరు కేంద్ర మంత్రులు దద్దమ్మలే
- అందుకే రావాలసిన నిధులు కూడా రావడం లేదు

2లో

# ఏపీలో గుంతల రహిత రోడ్లను నిర్మిస్తాం-మంత్రి టీజీ భరత్




కర్నూలు : ఏపీలో గుంతల రహిత రోడ్లను నిర్మిస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. మిషన్ పాట్ హెూల్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని మంత్రి టీజీ భరత్ ప్రారంభించారు. శనివారం మిషన్ పాట్ హెూల్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా కర్నూలు నగరంలోని 5 రోడ్ల కూడలి (ఆర్.ఎస్. రోడ్డు జంక్షన్) నందు రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ%ొ% గత ప్రభుత్వంలో గుంతల రహదారుల్లో ప్రయాణాలు సాగించలేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. అప్పటి ప్రభుత్వం రోడ్లపై గుంతలను పట్టించుకోలేదన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు "మిషన్ పాట్ హెూల్ ఫ్రీ ఆంధ్ర ప్రదేశ్" కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని రహదారులు గుంతలుగా లేకుండా చేసేందుకు

మిగతా 2లో

# యూనివర్శిటీల్లో ప్రక్షాళన జరగాల్సిందే



కూడా వెనుకాడబోనని ఇదే సందర్భంగా సుతిమెత్తగా హెచ్చరించారు.యూనివర్సిటీల్లో డ్రగ్స్, గంజాయి విక్రయాలపైన దృష్టి సారించాలన్నారు.. ఎప్పటికప్పుడు విద్యార్థుల నడవడిక గమనిస్తూ ఉండాలని అన్నారు..డ్రగ్స్ తీసుకుంటున్న విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇచ్చి వారిని మంచి మార్గంలో పయనించేలా చూడాల్సిన బాధ్యత కూడా అధ్యాపక వర్గంపైనా, వైస్ చాన్సలర్లపైనా ఉందని పేర్కొన్నారు సిఎం.కాగా, వరి ప్రభావితంతోనో వైఎస్ చాన్సలర్ పోస్టులకు ఎంపిక జరగలేదన్న రేవంత్ . మెరిట్, సామాజిక సమీకరణల ఆధారంగానే ఎంపిక చేశామని అన్నారు%ొ% బాగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కోరారు.ఈ సమావేశంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ.బాలకృష్ణా రెడ్డి, కార్యదర్శి ప్రొ.శ్రీరాం వెంకటేష్, విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం తో పాటు ఆయా వర్సిటీలకు కొత్తగా నియమితులైన వైస్ చాన్సలర్లు ప్రొ. ఎం. కుమార్ (ఉస్మానియా), ప్రొ. ప్రతాప రెడ్డి (కాకతీయ), ప్రొ. జీఎన్ శ్రీనివాస్ (పాలమూరు), ప్రొ. నిత్యానంద రావు (తెలుగు), ప్రొ. అల్తాఫ్ హుస్సేన్ (మహాత్మాగాంధీ), ప్రొ. యాదగిరి రావు (తెలంగాణ), ప్రొ. అల్దాస్ జానయ్య (జయశంకర్ వ్యవసాయ), ప్రొ. రాజిరెడ్డి (కొండాలక్ష్మణ్ బాపూజీ ఉద్యాన వర్సిటీ), ప్రొ. ఉమేష్ కుమార్ (శాతవాహన), ప్రొ. సూర్య ధనుంజయ (మహిళా వర్సిటీ), ప్రొ. గోవర్ధన్ (బాసర ఐఐఐటీ) పాల్గొన్నారు.డియర్ నరేంద్రమోదీ గారూ... అంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాని మోదీకి ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. మా ప్రభుత్వంపై మీరు చెప్పిన అవాస్తవాలను సరిదిద్దుతున్నానని పేర్కొన్నారు. అమలు చేయలేని హామీలతో కాంగ్రెస్ చాలాచోట్ల ప్రజల ముందు దోషిగా నిలబడిందని, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో అభివృద్ధి కుంటుపడి ఆర్థిక పరిస్థితి దిగజారిందని ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. ఈ విమర్శలపై సీఎం స్పందించారు.తెలంగాణ రాష్ట్రంపై, మా ప్రభుత్వంపై మీరు చేసిన ప్రకటన సరికాదని, మీ విమర్శల్లో వాస్తవిక లోపాలు ఉన్నాయని, అందుకే నేను వాస్తవాలు మీ ముందు ఉంచుతున్నానని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ పదేళ్ళ పాలనతో అందరూ ఇబ్బంది పడ్డారని, గత ఏడాది డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణలో అందరిలోనూ సంతోషం వెల్లివిరిసిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రెండు హామీలను అమలు చేశామని వెల్లడించారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల కవరేజీని అమలు చేశామన్నారు. గత పది నెలల కాలంలో తెలంగాణలో 101 కోట్లకు పైగా మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకున్నారని, తద్వారా వారు రూ.3,433.36 కోట్లు ఆదా చేసుకున్నట్లు పేర్కొన్నారు.రైతులకు భరోసా ఇచ్చే క్రమంలో రైతు రుణమాఫీని అమలు చేశామన్నారు. దీంతో రాష్ట్రంలోని 22,22,365 మంది రైతులు అప్పులు లేకుండా రాజులా జీవిస్తున్నారని తెలిపారు. రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని, ఇప్పటికే రూ.18 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయని పేర్కొన్నారు.ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని గుర్తు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ సిలిండర్ ధరలు ఎక్కువగా ఉన్నాయని, కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో మాత్రం కేవలం రూ.500కే గ్యాస్ సిలిండర్ వస్తుందని పేర్కొన్నారు. ఈ గ్యాస్ సిలిండర్ల ద్వారా 42,90,246 మంది లబ్ధి పొందినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని... ఇలా వచ్చిన కొన్నిరోజుల్లోనే ఏ బీజేపీ ప్రభుత్వం సాధించని రికార్డ్ సాధించాం అని పేర్కొన్నారు. హాస్టల్ విద్యార్థులకు చేసే కేటాయింపులు 40 శాతానికి పైగా పెంచామన్నారు. నిర్లక్ష్యానికి గురైన మూసీ పునరుజ్జీవానికి తాము అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. నదులు, చెరువులను తాము రక్షిస్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఒక్క అంగుళం చెరువు కూడా ఆక్రమణకు గురి కాలేదన్నారు. ఫ్యూచర్ సిటీ కోసం మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానంపై పవిత్రమైన నిబద్ధత కలిగి ఉన్నామని పేర్కొన్నారు. 11 నెలల కాలంలో బీఆర్ఎస్ చీకటి కోణాన్ని అంతం చేశామన్నారు. ఇప్పుడు తెలంగాణ ఉదయించిన సూర్యుడిలా ప్రకాశిస్తోందని పేర్కొన్నారు.కాగా, ఆర్థికంగా ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వవద్దని, బడ్జెట్‌కు అనుగుణంగా మనం హామీలు ఇవ్వాలని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తమ పార్టీ రాష్ట్ర యూనిట్లకు సూచించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వాలపై విమర్శలు గుప్పించారు.

# సంక్రాంతి లోపు రోడ్లపై గుంతలను పూడ్చేస్తాం.. చంద్రబాబు

చేసుకుంటున్నాయి మిట్టల్, నిప్పన్ కంపెనీలు.. ఇప్పటికే ఎన్ఎండీసీ తదితర సంస్థలతో ఒప్పందాలు చేసుకొని విశాఖలో గల తమ పిల్లెట్స్ తయారీ పరిశ్రమకి ముడి ఇనుము దిగుమతి చేసుకుంటున్నాయి.దీంతో నక్కపల్లి వద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే దానికి ముడి సరుకుగా ఈ పిల్లెట్స్ అందించగలవు. వాటితో పాటు ఒడిశా, ఛత్తీస్‌ఘడ్ నుంచి ముడి ఇనుము కూడా ఏర్పాటు చేసుకోగలవు. దీని కోసం అవి నక్కపల్లికి సమీపంలో ఓ పోర్ట్ కూడా నిర్మించడానికి 3,000 మీటర్ల పొడవునా సముద్రతీరాన్ని కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాయి. అంటే ఆ పోర్ట్ నిర్మాణం, నిర్వహణ ద్వారా కూడా వేలాదిమందికి శాశ్విత ప్రాతిపదికన ఉద్యోగాలు, ఉపాధి లభించబోతున్నాయి. దీనికి కూడా చంద్రబాబు ఆమోద ముద్రవేశారు.మొదటి దశ నిర్మాణ పనులు పూర్తయ్యి ఉత్పత్తి ప్రారంభించేలోగా ప్లాంట్‌లో పనిచేసే ఉద్యోగుల కోసం ఓ టౌన్ షిప్ కూడా నిర్మించాలని భావిస్తోంది. దాని కోసం మరో 440 ఎకరాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరాయి. ఇక మొదటి దశ ప్లాంట్‌లో ఉత్పత్తి మొదలవగానే దానికి సమీపంలోనే సుమారు రూ.లక్ష కోట్ల పెట్టుబడితో ఏడాదికి 10.5 టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో మరో ప్లాంట్‌లో ఏర్పాటు చేయాలనుకుంటున్నట్లు మిట్టల్, నిప్పన్ కంపెనీలు ప్రభుత్వానికి తెలిపాయి. అప్పుడు దాని కోసం మరో 8,800 ఎకరాలు అవసరం ఉంటుందని తెలిపాయి. ఈ ప్రతిపాదనను ఆమోదించిన చంద్రబాబు నేడు అధికారికంగా నక్కపల్లి సభలో ఈ స్టీల్ ప్లాంట్ నిర్మాణం గురించి ప్రకటన చేశారు.. అలాగే మిట్టల్ స్టీల్ తో త్వరలోనే ఈ మేరకు ఎంఒయు చేసుకుంటామని చంద్రబాబు చెప్పారు.రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లే తమ ధ్యేయం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి పరవాడలో గుంతలు పడిన రోడ్లను పూడ్చే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక ప్రజలను ఉద్దేశించి సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. గుంతలు లేని రోడ్లకు నేడు (శనివారం) అనకాపల్లి జిల్లాలోని వెన్నెలపాలెంలో శ్రీకారం చుట్టామని తెలిపారు.గుంతల రోడ్లు నరకానికి రహదారులు అని.. రోడ్ల మీద గర్భిణీలు డెలివరీ అయ్యారని.. ఈ పాపం గత పాలకులదే అంటూ మండిపడ్డారు. గుంతల రోడ్ల వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగాయని ఎంతోమంది చనిపోయారని అయినా గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఐదేళ్లలో రహదారుల కోసం కేవలం రూ.1000 కోట్లు ఖర్చు పెట్టారన్నారు.మంచి రోడ్లు నాగరికతకు చిహ్నమని.. అభివృద్ధికి ఆనవాళ్లు మంచి రహదారులు అని చెప్పుకొచ్చారు. వచ్చే సంక్రాంతికి రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు ఉండాలన్నారు. వర్షం వస్తే గతంలో రోడ్లు స్విమ్మింగ్ పూల్‌ను తలపించే విధంగా ఉన్నాయన్నారు. రౌడీ రాజకీయాలు వద్దని.. అభివృద్ధి రాజకీయాలు కావాలని వెల్లడించారు.

"నేను ఎక్కడకు వెళ్ళినా పరదాలు లేవు, చెట్లు కొట్టడం లేదు. మళ్లీ రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయి. మంచి రోడ్లు వస్తాయి" అని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలను, మద్యాన్ని తాకట్టు పెట్టి డబ్బులు తెచ్చారని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాలన్నారు. డబ్బులు ఊరికనే రావు%ొ% సంపద సృష్టిస్తే డబ్బులు వస్తాయన్నారు. రూ.860 కోట్లు తో రాష్ట్రంలో మొత్తం గుంతలు పూడుస్తున్నామన్నారు. రాష్ట్రంలో జగన్ విధ్వంసం సృష్టించారన్నారు. గాడి తప్పిన వ్యవస్థలను%ొ%గాడిలో పెడతానని తెలిపారు. రానున్న రోజుల్లో అన్ని రోడ్లు వేస్తామని ఇందుకోసం ఒక పక్కా ప్రణాళిక వేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులు

తెలిపారు. గ్రామీణ తెలంగాణలో ఉపాధి పెంచాలనే తపన, సంపద సృష్టిలో అందరినీ భాగస్వామ్యం చేయాలనే తాపత్రయం గులాబీ దళపతి కేసీఆర్‌కు ఉందని వెల్లడించారు.తెలంగాణలో ఉన్న డిమాండ్‌కు తగ్గట్టుగా ఇక్కడే మాంసం, పౌల్ట్రీ ఉత్పత్తులు పెంచే ప్రయత్నం చేశామని కేటీఆర్ తెలిపారు. ఇతర రాష్ట్రాలనుంచి ప్రతినిత్యం వచ్చే వందలాది లారీల దిగుబడికి గత పదేండ్లలో కళ్లెంవేశాని చెప్పారు. ప్రతి ఆలోచన వెనక ఒక సుదీర్ఘ అధ్యయనం ఉందని, కేసిఆర్ లక్ష్యం ఆరోగ్య తెలంగాణ నిర్మాణమని స్పష్టం చేశారు. నేడు గొర్లు, చేప పిల్లల పంపిణీని నిలిపేసి కుల వృత్తులను రూపుమాపే కుట్రలు చేస్తున్న పాలకులారా కేంద్రం లెక్కలు చూసైనా బుద్ధి తెచ్చుకోవాలని ఎక్స్ వేదికగా సూచించారు.మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై మరోసారి ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తీవ్ర విమర్శలు గుప్పించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులొచ్చాయన్నారు. ప్రజాస్వామిక తెలంగాణలో మరోసారి ఎనుకటికాలంలా బూటుకాళ్ల శబ్దాలతో తెల్లవారే రోజులొచ్చాయని దుయ్యబట్టారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నిస్తే కేసులు పెడతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది నియంతృత్వ రాజ్యమని, ప్రభుత్వం నిర్బంధాన్ని నిర్మిస్తుందని ఫైర్ అయ్యారు. హక్కులను అడిగితే బెదిరింపులకు పాల్పడుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోరాటం తెలంగాణకు కొత్తకాదని, ఈ మట్టి పొత్తిళ్లలోనే పోరాటం ఉందని పేర్కొన్నారు.

ప్రజాస్వామిక తెలంగాణ పునరుద్ధరణకై పోరాడుతామన్నారు. హైదరాబాద్‌లో 144 సెక్షన్ అమలులో ఉండగా, 13 జిల్లాల్లో అధికారికంగా, 20కిపైగా జిల్లాల్లో అనధికారికంగా కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ యాక్ట్‌ను అమలు చేస్తోందని దుయ్యబట్టారు.

# బీజేపీలో దక్కుతున్న గౌరవం ఏమిటో మహేశ్వర్ రెడ్డి ఆలోచించాలి

**హైదరాబాద్:** బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డికి ఆ పార్టీలో దక్కుతున్న గౌరవం ఏమిటో ఆలోచించాలని... బీజేపీ కార్యాలయంలో ఆయనకు కనీసం కుర్చీ కూడా లేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఆయనకు పార్టీ కార్యాలయంలో కనీసం స్థానం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రజాస్వామిక స్వేచ్ఛ... ఇతర ఏ పార్టీలోనూ లేదన్నారు. బీజేపీలో అంతకంటే లేదని వ్యాఖ్యానించారు.ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రధాని మోదీ ఎప్పుడూ వాస్తవాలు తెలుసుకునే ప్రయత్నం చేయరని, కానీ తమ పార్టీపై విమర్శలు చేస్తారని మండిపడ్డారు. విమర్శలను రాహుల్ గాంధీ మాత్రం పాజిటివ్‌గా తీసుకుంటారన్నారు. సీఎం మారుతారన్న మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలను ఆయన ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సజావుగా సాగుతుందన్నారు.కులగణన కోసం కనెక్టింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు మహేశ్వర్ రెడ్డి తెలిపారు. కులగణన విషయంలో రాహుల్ గాంధీ చిత్తశుద్ధితో ఉన్నారని తెలిపారు. కేసీఆర్ ప్రజలను వంచించారని... అందుకే తమకు అధికారం కట్టబెట్టారన్నారు. తమ సీఎం, మంత్రులు, పార్టీ నేతలు... ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయరని ఆశాభావం వ్యక్తం చేశారు.

# తెలంగాణపై కేంద్రంది అంతా వివక్షే..

**హైదరాబాద్:** కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపుతోందని విమర్శించారు మంత్రి పొన్నం ప్రభాకర్. తెలంగాణకి బడ్జెట్ లో కేంద్ర ప్రభుత్వం రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. వరదలతో నష్టపోతే ముష్టి రూ. 400 కోట్లు ఇచ్చారని మండిపడ్డారు. ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు దద్దమ్మలని, ఇంత నష్టం జరిగినా ఆ ఇద్దరు ఏం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇవాళ డీసీసీ కార్యాలయంలో కులగణన, సమగ్ర కుటుంబ సర్వేపై విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ%ొ% కాంగ్రెస్ డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం కులగణన నిర్వహించబోతున్నామని చెప్పారు. ప్రతి ఇంటిలో, ప్రతి గ్రామంలో సర్వే చేస్తామన్నారు.. అన్నివర్గాల వారికి న్యాయం చేయాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. సర్వే ద్వారా తెలంగాణ రాష్ట్రం దేశానికి దిక్సూచిగా మారబోతుందని చెప్పారు. కుల గణనలో పాల్గొనే ఎన్యుమురేటర్లతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళాలని సూచించారు.బీసీ, ఎస్సీ, మైనారిటీల పట్ల చిత్తశుద్ధి ఉంటే బీఆర్ఎస్ పార్టీలో కీలక పదవులు వారికి ఇవ్వాలని పొన్నం ఆ పార్టీని కోరారు.. లక్ష రూపాయల రుణమాఫీని ఐదు దఫాల్లో చేసిన వాళ్లు తమ గురించి మాట్లాడితే ఊరుకోవద్దన్నారు పొన్నం. మన పార్టీని తిడితే మన తల్లిని తిట్టినట్లుగా భావించాలని, మనం కూడా ఎదురుదాడి చేయాలని కోరారు.. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు పార్టీలకతీతంగా ఇవ్వబోతున్నామని, ఇది ఒక చారిత్రాత్మకమైన ఘటనగా మిగిలిపోవాలన్నారు.

# ఏపీలో గుంతల రహిత రోడ్లను నిర్మిస్తాం-మంత్రి టీజీ భరత్

చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి దశలో 8,000 కిలోమీటర్ల రోడ్డులో 290 కోట్ల రూపాయల వ్యయంతో రోడ్డు మరమ్మత్తు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. రెండవ దశలో 8,000 కిలోమీటర్ల రోడ్డులో 350 కోట్ల రూపాయల వ్యయంతో రోడ్డు మరమ్మత్తు పనులు కూడా చేపట్టడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు కర్నూలు జిల్లాలో మిషన్ పాట్ హోల్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం కింద మెదటి దశలో 69పనులను రూ.11.16 కోట్ల వ్యయంతో 412.15 కిలోమీటర్లలో గుంతల రహిత రహదారులు చేపట్టినట్లు తెలిపారు. రెండవ దశలో 171 పనులు 8.71 కోట్లతో 426.55 కిలోమీటర్ల రోడ్లను గుంతల రహిత, ముళ్ళ కంప చెట్లు లేని రహదారులుగా డిసెంబర్ నెలలో పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. మన కర్నూలు టౌన్ 5 రహదారుల కూడలి (ఆర్.ఎస్ .రోడ్డు జంక్షన్) నుండి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని మంత్రి తెలిపారు.%జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య మాట్లాడుతూ మిషన్ పాట్ హోల్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా కర్నూలు జిల్లాలో మొదటి దశగా 69 పనులను 11.16 కోట్ల వ్యయంతో 412.15 కిలోమీటర్ల ను గుంతల రహిత రహదారులు చేపట్టామని, డిసెంబర్ నాటికి ప్రజల సౌకర్యాల కొరకు రోడ్లలోని గుంతలన్నింటిని పూడ్చడం పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రెండవ దశలో ఇంకొక దాదాపు 400 కిలోమీటర్ల రోడ్ల లోని గుంతలను మరమ్మతులు చేసి సంక్రాంతి పండుగ నాటికి ప్రజల సౌకర్యం కోసం మంచి రోడ్లను అందించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఎస్.ఈ మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఆర్ అండ్ బీ ఈ.ఈ సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# జమ్ముకశ్మీర్‌లో వరుస ఎన్‌కౌంటర్లు.. ముగ్గురు ఉగ్రవాదులు హతం



జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులపై భద్రతా బలగాలు శనివారం నుంచి ఆపరేషన్ ప్రారంభించాయి. శ్రీనగర్‌లోని ఖన్యార్, అనంత్‌నాగ్ జిల్లా లర్నూలో ఉగ్రవాదులపై భద్రతా బలగాల ఆపరేషన్ కొనసాగుతోంది. ఈ ఆపరేషన్‌లో ఇప్పటివరకు ముగ్గురు ఉగ్రవాదులు హతమవ్వగా, నలుగురు భద్రతా సిబ్బంది గాయపడ్డారు.జమ్ముకశ్మీర్ మరోసారి వరుస ఎన్‌కౌంటర్లతో దద్దరిల్లుతోంది. శ్రీనగర్ లోని కన్యర్ ప్రాంతంలో ఉగ్రవాదులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. వీరిలో ఓ విదేశీ ఉగ్రవాది ఉన్నట్లు అధికారులు తెలిపారు. నలుగురు సీఆర్‌పీఎఫ్ జవాన్లకు గాయాలయ్యాయి. గాయపడ్డ జవాన్లను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. ఉగ్రవాదులు నక్కిన ఇంటిని సైన్యం స్వాధీనం చేసుకుంది. మరోవైపు అనంత్‌నాగ్‌లో కూడా ఉగ్రవాదులతో ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది. ఈ ఎన్‌కౌంటర్‌లో కూడా ఇద్దరు ఉగ్రవాదులు చనిపోయారు. హల్కర్‌గల్లీ ప్రాంతంలో నక్కిన ఉగ్రవాదులు భద్రతా బలగాలపై కాల్పులు జరిపారు. అయితే ఆర్మీ వెంటనే కూంబింగ్ చేపట్టింది. ఇద్దరు విదేశీ ఉగ్రవాదులను మట్టుబెట్టింది.కాశ్మీర్ డివిజన్‌లోని రెండు చోట్ల భద్రతా సిబ్బంది, ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. కశ్మీర్ డివిజన్‌లోని శ్రీనగర్ జిల్లా ఖన్యార్‌లో తెల్లవారుజాము నుంచి ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది. ఈ ఘటనలో ఓ ఉగ్రవాదిని భద్రతా బలగాలు హతమార్చాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో 1-2 మంది ఉగ్రవాదులు దాగి ఉండే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. శ్రీనగర్ ఖన్యార్ నివాస ప్రాంతం, అందువల్ల భద్రతా దళాలు ప్రాణ నష్టాన్ని తగ్గించడానికి ప్రయత్నిస్తున్నాయి.. దీని ఫలితంగా ఆపరేషన్ సమయం తీసుకుంటోందని పేర్కొంటున్నారు. రెండో ఎన్‌కౌంటర్ దక్షిణ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలోని లార్నూలో జరిగింది.. ఇందులో ఇద్దరు ఉగ్రవాదులు హతమైనట్లు ఆర్మీ ధృవీకరించింది. ఈ విధంగా మొత్తం ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి.సెంట్రల్ కశ్మీర్‌లోని బుద్గామ్ జిల్లాలో శుక్రవారం సాయంత్రం ఆర్మీ వాహనంపై కాల్పులు జరిగిన ఘటన తర్వాత బందిపొరలో పెద్ద ఎత్తున సెర్చ్ ఆపరేషన్ జరుగుతోంది. సెంట్రల్ కాశ్మీర్‌లోని బుద్గామ్ జిల్లాలోని మాగంలో ఉగ్రవాదులు గత రాత్రి ఇద్దరు వలస కార్మికులపై దాడి చేసి గాయపరిచారు.. దీని ఫలితంగా దాడి చేసిన వారిని పట్టుకునేందుక ఆర్మీ సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించింది.జమ్ముకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల తరువాత ఉగ్రదాడులు పెరిగిపోవడంపై స్పందించారు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్. సరిహద్దుల్లో పరిస్థితి పూర్తిగా అదుపు లోనే ఉందన్నారు. ఉగ్రవాదులపై భద్రతా బలగాలు ఉక్కుపాదం మోపుతున్నట్టు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్‌లో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీని సందర్శించారు రాజ్‌నాథ్. అధునాతన ఆయుధాల తయారీని ఆయన పరిశీలించారు.

# కొండ శిఖరం మీద అమ్మోరి గుడి.. ఒక్కసారిగా పోటెత్తిన భక్తులు.. అప్పుడే ఏం జరిగిందంటే..



కొండ శిఖరం మీద అమ్మోరి గుడి.. అష్టకష్టాలు పడి అయినా, ఆ గుడికి వెళ్లాలని భక్తుల తాపత్రయం. ప్రాణాలకు తెగించి గుట్టలు, లోయలు దాటేస్తారు.. నిలువెత్తు కొండలైనా ఎక్కేస్తారు..! కర్నాటకలో వేల మంది భక్తులు ఇలాంటి సాహసమే చేశారు. ఐతే.. విపరీతమైన రద్దీ, రిస్కుతో కూడిన వాతావరణం వల్ల ఒక్కసారిగా పరిస్థితి అదుపు తప్పింది.

చీమల దండు.. కొండ మీదకు దండయాత్ర చేస్తున్నట్లున్న దృశ్యాలు. కొండపై కొలువున్న దేవిరమ్మ దర్శనం కోసం భక్తుల దండు ఇలా కదిలింది. విశ్వాసం పర్వతాలను కదిలిస్తుందంటారు. నమ్మకం ఆ పర్వతాలను కూడా అధిగమించేలా చేస్తుందనడానికి ఇదే సాక్ష్యం. కర్నాటకలో వేల మంది భక్తులు ఇలాంటి సాహసమే చేశారు. కొండంత రిస్క్ తీసుకుని మరీ అమ్మోరి కొండ ఎక్కారు. ఐతే.. విపరీతమైన రద్దీ, రిస్కుతో కూడిన వాతావరణం వల్ల ఒక్కసారిగా పరిస్థితి అదుపు తప్పింది. నిట్టనిలువుగా ఉండే కొండ శిఖరం. వెళ్లడానికి సరైన మార్గం లేదు. అయినా అష్టకష్టాలు పడి భక్తులు కొండ ఎక్కారు. అమ్మవారి దర్శనం కోసం ఈ కష్టాలన్నీ పడ్డారు. కర్నాటక లోని చిక్క మగళూరు మాణిక్యధార కొండపై కొలువున్న దేవిరమ్మ దర్శనం కోసం భక్తులు, భారీ సంఖ్యలో కొండకు పోటెత్తారు. ఆ క్రమంలోనే చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఎప్పుడో రాజుల కాలంలో కట్టిన మెట్లు. అవి కూడా దాదాపుగా శిథిలమై పోయి ఉన్నాయి. ఎక్కండి చూద్దాం అంటూ భక్తులను ఛాలెంజ్ చేస్తున్న మెట్లు. అవి కూడా నిట్టనిలువుగా ఉన్నాయి. వాటిని చూస్తే ఎవరైనా సరే బేజారెత్తి పోవాల్సిందే. అయితే భక్తి ముందు అన్నీ బలాదూర్. తాళ్లు పట్టుకుని కొండ పైకి భక్తులు ఎగబాకారు. కాలు తీసి కాలు వేస్తే, జర్రున జారిపోవడం ఖాయం. కాలు జారిందా, పక్కనే ఉన్న లోయలో పడతారు. కొండ పైకి వెళ్లే, దారి బురదమయంగా ఉంది. అయినా సరే, భక్తులు ప్రాణాలకు తెగించి కొండను ఎక్కారు.మాణిక్యధార కొండకు వేల సంఖ్యలో భక్తులు పోటెత్తారు. పర్వత శిఖరం మీద కొలువైన దేవిరమ్మ దర్శనం కోసం పెద్ద సంఖ్యలో భక్తులు కొండ ఎక్కడానికి ప్రయత్నించారు. పరిమితికి మించి భక్తులు కొండ పైకి రావడంతో గందరగోళం నెలకొంది. దీంతో పరిస్థితి అదుపు తప్పింది. 10 మంది భక్తులు కొండపై నుంచి జారిపడ్డారు. ఊపిరి ఆడక ఓ భక్తురాలు.. తీవ్ర అస్వస్థతకు గురైంది. తాళ్ల సాయంతో ఆ మహిళను రక్షించి ఆస్పత్రికి తరలించారు పోలీసులు.ఏడాది పొడవునా ఖాళీగా ఉండే%ొ%ఈ ఆలయం, ఒక్క రోజు మాత్రం భక్తులతో ఇలా కిటకిటలాడిపోతుంది. ఏడాదికి ఒకసారి మాత్రమే చిక్కమగళూరు తాలూకాలోని మాణిక్యధార దేవీరమ్మ కొండపై దర్శనానికి అనుమతిస్తారు. దీంతో వేలాది మంది భక్తులు అమ్మవారి దర్శనానికి పోటెత్తడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. భక్తుల రద్దీ నేపథ్యంలో, పోలీసులు అప్రమత్తమయ్యారు. సహాయ చర్యల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# అక్రమ కేసులకు, బెదిరింపులకు భయపడం

నియామకాలు చేపట్టిందన్నారు. కానీ నియామకాలపై మీరు (రేవంత్ రెడ్డి, కాంగ్రెస్) అసత్య ప్రచారం చేయడం దారుణమని పేర్కొన్నారు. మీరు (సీఎంను ఉద్దేశించి) 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకుంటున్నారని, కానీ వాటికి నోటిఫికేషన్లు ఇచ్చింది... పరీక్షలు నిర్వహించింది... సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేసింది కేసీఆర్ హయాంలో అని వెల్లడించారు.అయితే ఎన్నికల కోడ్ కారణంగా పెండింగ్ పడిన అపాయింట్‌మెంట్ ఆర్డర్లను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ, తామే నియామకాలు చేపట్టినట్లు చెప్పడం విడ్డూరమన్నారు. ఉద్యోగాలు ఇస్తున్నామని కేవలం తెలంగాణనే కాదు... యావత్ దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.. మొదటి సంవత్సరంలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది కానీ ఇప్పటి వరకు 2 లక్షల ఉద్యోగాలకు కనీసం నోటిఫికేషన్లు అయినా జారీ చేశారా? వాగ్దానం చేసిన 2 లక్షల ఉద్యోగాల్లో కనీసం 10 శాతానికి కూడా నేటికీ నోటిఫికేషన్ ఇవ్వలేదు.2. 2023 డిసెంబరు 9 నాటికి రుణమాఫీ పూర్తి చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ వాగ్దానం చేసిన మొత్తంలో సగం కూడా ఇవ్వలేదు. అర్హులైన రైతులలో సగానికి పైగా నేటికీ వేచి ఉన్నారు.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
ఆదివారం 03 నవంబర్ 2024

## నారాయణ పేట జిల్లా ప్రణాళిక అధికారి బాధ్యతల స్వీకరణ



**నారాయణ పేట ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 02 :** నారాయణ పేట జిల్లా ప్రణాళిక అధికారిగా యోగనంద బాధ్యతలు స్వీకరించారు, ఈ సందర్భంగా కలెక్టరేట్ లో కలెక్టర్ శిక్తా పట్నాయక్ ను మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్చము అందజేశారు. జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని నిధులను పక్కడ్ బందీగా నిర్వహించాలని కలెక్టర్ అన్నారు,కాగా, యోగానంద్ హైదరాబాద్ నుండి బదిలీలో భాగంగా నారాయణ పేట జిల్లా ప్రణాళిక అధికారిగా వచ్చారు.

## జిల్లాలో పోలీస్ యాక్ట్ అమలు




**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 02 :** నిర్మల్ జిల్లాలో ఈనెల 30 వరకు యాక్ట్ అమలు చేస్తున్నట్లు జానకి షర్మిల శనివారం తెలియజేయడం జరిగింది. ఈ నెల 30 వరకు ఊరేగింపులు గాని పబ్లిక్ మీటింగ్లు గాని ధర్నాలు గాని నిర్వహించకూడదని ఆదేశించారు. బహిరంగ సమావేశాలకు ముందస్తుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని లేదంటే చట్టరిస్తే చర్యలు తీసుకుంటాను జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలియజేయడం జరిగింది

## సమగ్ర సర్వేలు చేయమన్న అంగన్వాడీ టీచర్లు




**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 02 :**బాసర మండలంలో ఎమ్మార్వో ఆఫీస్ లో వినతి పత్రం అందించిన అంగన్వాడీ టీచర్లు సమగ్ర కుటుంబ సర్వే జయము అని రాసిచ్చారు. సమగ్ర కుటుంబ సర్వే టీచర్లకు ఇచ్చిన గాని అంగన్వాడీ టీచర్లకు ఇవ్వడం జరిగింది ఇది వేరే డిపార్ట్మెంట్ ఇవ్వాలని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క టీచర్లకు ఇవ్వడం జరిగింది అయినా మళ్లీ అంగన్వాడి టీచర్లకు ఈ సర్వేను అప్ప చెప్పడం సరికాదు అని తెలియజేశారు ఈ సర్వే వేరే డిపార్ట్మెంట్ కు ఇవ్వాలని ఎమ్మార్వో వినతిపత్రం అందించారు సమగ్ర సర్వే అంగన్వాడి టీచర్ చేయాలని కోరుతున్నాను లేనియెడల సి ఐ టి యు ఆధ్వర్యంలో పోరాట చేస్తామని తెలియజేయడం జరిగింది

## బాసర అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర మాజీ మంత్రి



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 02 :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అధికారులు మరియు అర్చకులు స్వాగతం పలికారు. అర్చకులు హారతులు తో పాటు మరియు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయనతోపాటు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి సర్వేను పగడ్బందీగా నిర్వహించాలి



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 02 :**సమగ్ర ఇంటింటి సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శుక్రవారం సారంగాపూర్ మండలంలోని చించోలి గ్రామంలో సామాజిక ఆర్థిక , విద్య, ఉద్యోగ, రాజకీయ అంశాలపై కుల సర్వే నిర్వాహనకై అధికారులు చేస్తున్న సన్నద్ధత తీరును పరిశీలించారు. గ్రామానికి సంబంధించిన వివరాలను హౌస్ లిస్టింగ్ తీరుకు సంబంధించిన వివరాలను అధికార అధికారులను అడిగి తెలుసుకు న్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది నుంచి సదర్ ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తుంది

**కూకట్పల్లి ( మన వెలుగు ) నవంబర్ 02 :**కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ లో కొరమ్స్ సదర్ సయ్యటా ఆధ్వర్యంలో మూసాపేట్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదర్ ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సదర్ అనేది యాదవుల ఖాదర్ అని,అందుకే ప్రతీ దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసుకునే సదర్ ఉత్సవాల సమ్మేళనాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది నుంచి అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించడం హర్షణీయమని అన్నారు.యాదవుల ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పేందుకు దశాబ్దాలుగా సదర్ సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. యాదవుల ఐక్యత, పాడిపంటలు, పశు సంపదను ప్రతి బింబిస్తూ ప్రతీ ఏటా యాదవులు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించే సదర్ పండుగ ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. ఆ కృష్ణుని ఆశీస్సులతో యాదవ సోదరులు అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, పులి శ్రీకాంత్ పటేల్, ఐలయ్య యాదవ్, ఎల్లేష్ యాదవ్, అనిల్ యాదవ్, శేఖర్ గజానంద్, వెంకటేష్ యాదవ్, కర్క పెంటయ్య, ఐఎన్ టియుసి నాయకులు నరసింహయాదవ్, మల్లేష్ యాదవ్, గణేష్ యాదవ్, వేంకటేష్ పెద్ద ఎత్తున యాదవ సోదరులు పాల్గొన్నారు.



## ఆపదలో ఉన్న మహిళకు లక్ష రూపాయల ఎల్వోసి మంజూరు పత్రాలు అందజేత



**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) నవంబర్ 02 :**ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన శ్రీవిద్య అనే మహిళ అనారోగ్యంతో శస్త్ర చికిత్స నిమిత్తం నిమ్స్ ఆస్పత్రిలో చేరడంతో, ఆమె భర్త మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సంప్రదించి, ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందించేందుకు సహాయం చేయాలని కోరారు. తక్షణమే మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ స్పందించి, ఇంఛార్జ్ మంత్రి శ్రీధర్ బాబు ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లక్ష రూపాయల ఎల్.ఓ.సి ని మంజూరు చేయించారు. మంజూరైన లక్ష రూపాయల ఎల్వోసీ పత్రాలను సదరు భాదిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సచివాలయ ఆవరణలో చెక్కుని అందజేశారు. ఆపద సమయంలో స్పందించి, తక్షణ సహాయం అందించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ భాదిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్, ఉప్పల్ నియోజకవర్గాల కాంగ్రెస్ ఇంచార్జులు వజ్రేష్ యాదవ్, పరమేశ్వర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## షెడు నిర్మాణానికి సహకరించండి

### సిపిఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్

**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) నవంబర్ 02 :**భవన నిర్మాణ కార్మిక సంఘం అస్బెస్టస్ అడ్డా సమస్య పై కూకట్పల్లి డిప్యూటీ కమిషనర్ను కలిసి వినతిపత్రం అందజేసిన జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్పల్లి జోన్ పరిధిలో ఉన్న అస్బెస్టస్ కాలనీ కామన్ వద్ద గత 10 సంవత్సరాల నుండి భవన నిర్మాణ కార్మికులు అడ్డగా చేసుకొని ఒక చిన్న షెడ్డును వేసుకొని కార్మికుల సమస్యలు,ప్రతి అమావాస్య రోజు కలుసుకొని సమావేశం నిర్వహించుకుంటున్నారు. షెడ్డు వేసినప్పుడు కేవలం 50 మంది కార్మికులు ఉండేవారని నేడు సుమారు 300 మంది కార్మికులు ప్రభుత్వం గుర్తింపు పొంది ఉంది ప్రతి అమావాస్యకు వస్తున్నారని వర్షా కాలంలో కార్మికులకు ఇబ్బంది అవుతుందని కావున షెడ్డును పొడగించు కుంటే సమస్య తీరుతుందని కావున మీరు భవన నిర్మాణ కార్మికులకు తగిన సహాయం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసురత్నం, కూకట్పల్లి ఏఐటీయూసీ కార్యదర్శి కృష్ణ,ఏఐటీయూసీ



జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, అధ్యక్షుడు హరినాథ్,భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు నాగప్ప, బాలాజీ,%ఎ%మోహన్ రావు, యెషోబు, దావీద్, మనోహర్ చారీ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్షలు నిర్వహించిన ట్రస్టు చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి




**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు )నవంబర్ 02 :**ఎస్పీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఇకనుండి దశలవారీగా బస్తీలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు ఆ ట్రస్టు చైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి అన్నారు. గాజుల రామారం డివిజన్ చిత్తారమ్మ దేవి నగర్ లో శనివారం ఎస్ పి ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న ఎస్పిఆర్ గ్లోబల్ స్కూల్లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సొంటి రెడ్డి పున్నారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించగా కుత్బుల్లాపూర్ వివిధ ప్రాంతాల నుండి వైద్య శిబిరానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. అనుభవజ్ఞులైన వైద్యులచే 250 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించారు చూపు మందగించిన వారికి కళ్ళజోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లిసొంటిరెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ మన శరీర అవయవాల్లో అత్యంత ముఖ్యమైనవి కళ్ళు అని, నగరంలో రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్యం కారణంగా చిన్న నుండి పెద్దవారి వరకు చాలామందికి చూపు మందగించిందన్నారు. పేద మధ్యతరగతి వారిని దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమం నిర్వహించాము అని అన్నారు.

## సిసిఐ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ( మన వెలుగు)నవంబర్ 02 :**సీసీఐ ద్వారా రైతులు తమ ప్రత్తిని అమ్ముకొని ప్రభుత్వం అందించే మద్దతు ధరను సద్విని చేసుకోవాలని దళారు లను నమ్మి మోసపోవద్దని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు తెలిపారు.శనివారం సుజాతనగర్ మండలంలోని దేలమడుగు గ్రామంలో గల మంజిత్ కాటన్ జిన్నింగ్ మిల్లులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వం మద్దతు ధర 7521 ఉందని రైతులు తేమ శాతం తక్కువగా ఉండేలా చూసుకోవాలి అని ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలన్నారు. రైతులను తేమ శాతం పేరుతో రైతులను వెనక్కి పంపించకుండా ఇబ్బందులకు గురి చేయవద్దని మార్కెట్ కమిటీ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బాధ్యత వహించాలని సూచించారు. జిల్లాలో 4 కొనుగోలు కేంద్రాలలో మన ప్రాంతంలో ఒకటి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రైతు వేదికలలో రైతు సమస్యలపై మాట్లాడేటప్పుడు పార్టీలకు అతీతంగా అందరూ రైతు సమస్యలపై చర్చించాలన్నారు సీసీఐ కేంద్రంలో తెలుగు లో మాట్లాడే సి సి ఐ అధికారులను నియమించాలని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.కార్పొరేషన్ ప్రక్రియ జరగడం సంతోషకరమని దాని వలన ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కుతాయన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు సొసైటీ చైర్మన్ మండే హనుమంతురావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు తాసిల్దార్ శిరీష ఏవో నర్మదా ఎంపీడీవో భారతి సిపిఐ మండల కార్యదర్శి భూక్య దస్రు జిల్లా సమితి సభ్యులు కుమారి



హనుమంతరావు జక్కుల రాములు నాయకులు వీర్ల దుర్గాప్రసాద్ కుమారి కృష్ణ కాంగ్రెస్ సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అధిక బరువును వేగంగా తగ్గించుకోవాలంటే ఈ జ్యూస్‌లలో ఏ రెండు జ్యూస్‌లను అయినా తాగండి..!

అధిక బరువు తగ్గాలంటే రోజూ వ్యాయామం చేయడం మాత్రమే కాదు, సరైన ఆహారాన్ని కూడా రోజూ తీసుకోవాల్సి ఉంటుంది. ఆరోగ్యవంతమైన డైట్‌ను పాటించడం వల్ల ఎంతటి మొండి కొవ్వును అయినా సరే సులభంగా కరిగించుకోవచ్చు. ముఖ్యంగా పొట్ట దగ్గర పేరుకుపోయిన కొవ్వు అయినా కూడా సరైన ఆహారం వల్ల కరిగిపోతుంది. తాజా పండ్ల రసాలను రోజూ తాగుతుంటే వాటిల్లో ఉండే పోషకాలు బరువు తగ్గేందుకు సహాయం చేస్తాయి. పండ్ల రసాలను కూడా మీరు మీ డైట్ ప్లాన్‌లో చేర్చుకోవాల్సి ఉంటుంది. దీంతో మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఇక ఈ 6 రకాల జ్యూస్‌లు బరువు తగ్గేందుకు సహాయం చేస్తాయి.

క్యారెట్ జ్యూస్..

మీరు వేగంగా బరువు తగ్గాలని చూస్తున్నట్లయితే క్యారెట్ జ్యూస్‌ను కచ్చితంగా డైట్‌లో చేర్చుకోవాల్సి ఉంటుంది. ఈ జ్యూస్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మిమ్మల్ని ఎక్కువ సేపు కడుపు నిండిన భావన కలిగి ఉండేలా చేస్తుంది. దీంతో కొవ్వును కరిగించుకోవడం తేలికవుతుంది.

కాకరకాయ జ్యూస్..

కాకరకాయ జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల లివర్ బైల్ యాసిడ్లను రిలీజ్ చేస్తుంది. దీని వల్ల కొవ్వు మెటబాలిజం పెరుగుతుంది. దీంతో కొవ్వు కరుగుతుంది. కనుక రోజూ కాకరకాయ జ్యూస్‌ను తాగుతుంటే ఫలితం ఉంటుంది.

కీరదోస జ్యూస్..

కీరదోస జ్యూస్ శరీరాన్ని చల్ల బరిచి ఉత్సాహంగా మార్చడమే కాదు, బరువును తగ్గించడంలోనూ పనిచేస్తుంది. కీరదోస జ్యూస్‌లో కాస్త నిమ్మరసం కలిపి తాగాల్సి ఉంటుంది. ఇందులో ఉండే నీటి శాతం, ఫైబర్ వల్ల సులభంగా బరువు తగ్గుతారు. కీరదోసలో నిమ్మరసంతోపాటు పుదీనా రసం కూడా కలిపి తాగితే ఇంకా ఎక్కువ ఫలితం పొందవచ్చు.

ఉసిరికాయ జ్యూస్..

ఉసిరికాయల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. అందువల్ల ఈ జ్యూస్‌ను రోజూ ఉదయం పరగడుపున తాగాల్సి ఉంటుంది. ఇది మెటబాలిజంను పెంచి జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. ఉసిరికాయ జ్యూస్‌లో కాస్త తేనె కలిపి తాగితే శక్తి కూడా లభిస్తుంది. అందువల్ల ఉసిరికాయ జ్యూస్‌ను రోజూ తాగాలి. దీంతో బరువును సులభంగా తగ్గించుకోవచ్చు.

దానిమ్మ జ్యూస్..

దానిమ్మ పండ్ల జ్యూస్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి మెటబాలిజంను పెంచి బరువు తగ్గేందుకు సహాయం చేస్తాయి. ఈ జ్యూస్‌ను తాగితే ఆకలి కూడా నియంత్రణలో ఉంటుంది. దీంతో తక్కువ ఆహారం తింటారు. ఫలితంగా బరువు తగ్గడం తేలికవుతుంది.

పుచ్చకాయ జ్యూస్

ఇందులో క్యాలరీలు తక్కువగా నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఈ జ్యూస్‌లో ఆర్జినైన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఒక అమైనో యాసిడ్. ఇది కొవ్వును కరిగించేందుకు సహాయపడుతుంది. జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. పుచ్చకాయల్లో ఉండే ఫైబర్ మిమ్మల్ని ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయకుండా చేస్తుంది.

# తోటకూర.. అన్ని రుచుల కలిపిన ఆకు కూరని ఎలా సాగు చేయాలి?



మన రాష్ట్రంలో ఆకు కూరలన్నీ కలిపి ప్రస్తుతం సుమారుగా 16,740 ఎకరాలలో సాగుచేయబడి, 36,823 టన్నుల దిగుబడినిస్తున్నాయి. ఆకు కూరలు సమీకృత పోషకాహారంలో చాలా ముఖ్యమైన భాగం. ఇందులో ఎక్కువ లవణాలు, విటమిన్లు, ప్రోటీన్లు ఉన్నాయి.మనం పండించే ఆకుకూరల్లో తోటకూర ముఖ్యమైనది. ఎలాంటి పరిస్థితుల్లో పెంచటానికి అనువైనది. శీతాకాలంలో ఉష్ణోగ్రత 15 సెల్సియస్ కంటే తక్కువ ఉంటే పెరుగుదల సరిగా ఉండదు.ఇసుకతో కూడిన గరప నేలలు అనుకూలం. ఉదజని సూచి 6.0 - 7.0 ఉన్న నేలలు అనుకూలం.

నీరు నిలిచే బంకమట్టి నేలలు, ఇసుక నేలలు పనికిరావు. నేలను 4 - 5 సార్లు బాగా దుక్కిదున్నాలి. ఎకరాకు 10 టన్నుల పశువుల ఎరువును వేయాలి. మళ్ళను బాగా చదునుగా చేసుకోవాలి.తోటకూరని ఎక్కువగా వర్షాకాలం అయితే జూన్ నుండి అక్టోబరు నేలలో సాగు చేస్తారు. వేసవికాలంలో మే నేలలో సాగు చేస్తే మంచి దిగుబడి వస్తుంది. ఎకరాకు 800 గ్రాముల విత్తనం అవసరమవుతుంది. విత్తనం వేసేటప్పుడు 10 రెట్లు సన్నటి ఇసుకతో కలిపి వేయాలి. నారుమడిలో పోసుకొని కూడా 20 సెం.మీ. దూరంలో నాటుకోవచ్చు. ఈ విధంగా చేస్తే 1 కిలో విత్తనం సరిపోతుంది. విత్తనం వెదజల్లితే ఎకరాకు 2 కిలోల విత్తనం కావాలి.

**తోటకూర రకాలు:**

ఆర్.ఎన్.ఎ. 1: ఆకులు, కాండం లేత ఆకుపచ్చ రంగులో ఉంటాయి. ఈ రకంలో విటమిన్ 'ఎ','సి'లు అధికంగా ఉండటంతో పాటు కాండం కూడా పీచు లేకుండా చాలా మృదువుగా ఉండి, రుచికరంగా ఉంటుంది. నెలరోజుల్లో ఒక ఎకరాకు 6-7 టన్నుల వరకు దిగుబడినిస్తుంది. మొదటి కోత విత్తిన 15-20 రోజులకు వస్తుంది. కోత తరువాత బాగా శాఖలు విస్తరిస్తాయి. నీటి ఎద్దడి, తెల్ల ఆకుమచ్చ తెగులును తట్టుకొని అధిక దిగుబడి నిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లోని అన్ని ప్రాంతాల్లో ఖరీఫ్, వేసవి కాలంలో పండించేందుకు అనువైనది.

ఆకులు,కాండం లావుగా ఉండి కండ కలిగి ఉంటాయి. ఒక ఎకరానికి 3-3.5 టన్నుల దిగుబడిని 25 రోజులలో ఇస్తుంది. ఆకులు వెడల్పుగా ముదురు ఆకుపచ్చ రంగుతో ఉంటాయి. విత్తనాలు చిన్నవిగా, నల్లగా ఉంటాయి.

ఆకులు కోలగ, ముదురు ఆకుపచ్చ రంగులో పొడవుగా ఉంటాయి. కాండం లేతగ, మృదువుగా ఉంటుంది. విత్తిన 30 రోజులకు కోతకు వస్తుంది. కాండం కూడ కూరగా పనికి వస్తుంది. ఎకరాకు 4-5 టన్నుల వరకు దిగుబడినిస్తుంది. విత్తనాలు పెద్దవిగా, నల్లగా ఉంటాయి.

మొక్కలు పొట్టిగా, ఆకులు చిన్నవిగా ఉంటాయి.

**సిరికూర :**

మొక్కలు పొట్టిగ, ఆకులు చిన్నవిగ ఉంటాయి. కాండం, వేరు కలిసే చోట గులాబిరంగులో ఉంటుంది. నాటిన 25 రోజులకు లేత మొక్కలను కాండంతో సహా కూరగా వాడుకొనవచ్చు. ఈ రకాలే కాకుండా పూసాకీర్తి, పూసాకిరణ్, పూసాలాల్ చౌలై, అక్క అర్క అరుణ రకాలను కూడా రైతులు సాగు చేస్తున్నారు. ఎకరాకు 20 కిలోల నత్రజని, 20 కిలోల భాస్వరం, 20 కిలోల పొటాష్ ల నిచ్చే ఎరువులను వేసి బాగా కలియదున్నాలి. కత్తిరింపులు తీసుకునే రకాలకు ఎకరాకు 30 కిలోల నత్రజనిని మూడు భాగాలుగా చేసి ప్రతి కత్తిరింపు తర్వాత నత్రజనిని వేసి నీరు పెట్టాలి.విత్తిన 15 %--% 20 రోజుల తర్వాత 20గ్రా యూరియా, ఒక లీటరు నీటికి, 20 పి.పి.యమ్ జిబ్బరెల్లిక్ ఆసిడ్ , ఒక లీటర్ నీటికి కలిపిన ద్రావణం పిచికారి చేస్తే అధిక లాభాలు వస్తాయి. అంతేకాక 25% నత్రజని ఆదా అవుతుంది. కలుపు నివారణకు ఎకరాకు డ్యుయల్ మందును తేలిక నేలలకు ఒక లీటరు లేదా బరువు నేలలకు 1.5 లీ. చొప్పున 200 లీటర్ల నీటిలో కలుపుకొని విత్తినలు నాటిన 24 - 48 గంటలలో భూమిపై పిచికారి చేయాలి. భూమిలో తేమను బట్టి 7 - 10 రోజుల వ్యవధితో నీరు కట్టాలి. వేసవిలో ప్రతి 5 - 6 రోజులకు ఒక తడిని ఇవ్వాలి.


ఆకుల అడుగు భాగాన తెల్లటి బుడిపెల వంటివి ఏర్పడతాయి. ఆకు పైభాగాన లేత పసుపు రంగు మచ్చలు ఏర్పడి, పండుబారి ఎండిపోతాయి. దీని నివారణకు లీటరు నీటికి 3గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ మందును కలిపి పిచికారి చేయాలి. ఆకుల అడుగు భాగం బాగా తడిచేలా చూడాలి.

చిన్న, పెద్ద పురుగులు ఆకులను కొరికి వేయడం వలన ఆకులు పనికి రాకుండా పోవడమేగాక, మార్కెట్ లో సరైన రేటురాదు. వీటి నివారణకు మలాథియాన్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పిచికారి చేసిన తర్వాత కనీసం 10 రోజుల వ్యవధి ఇచ్చి ఆకుకోయాలి.

కోత రకాలలో విత్తిన 25 రోజులకు మొదటి సారిగా తరువాత ప్రతి వారం నుండి 10 రోజులకు ఒక కోత చొప్పున 90 రోజులలో 4 %--% 5 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. మొక్కను వేర్లతో సహా పీకి కట్టలు కట్టే రకాలలో 3 టన్నుల వరకు దిగుబడి వస్తుంది.

# ఈ కోడి మాంసం కిలో 1200 రూపాయలు..!



కరోనా తర్వాత అందరూ ఉద్యోగం కన్నా వ్యాపార చేసుకోవడమే మేలు అన్ని అనుకుంటున్నారు. సొంత గ్రామంలో ఉండి అక్కడే వ్యాపారం చేసుకోవడానికి అందరూ ఇష్ట పడుతున్నారు. గ్రామంలోనే ఉంటూ లక్షల్లో లాభాలిచ్చే బిజినెస్ ఐడియాలతో వ్యాపారం చేయాలి అనుకున్న వారికి కడక్‌నాథ్ కోళ్ల వ్యాపారం మార్కెట్లో ఈ మధ్య కాలంలో బాగా సందడి చేస్తుంది. కడక్‌నాథ్ కోళ్లు నలుపు రంగులో ఉండి, వాటి రక్త మాంసాలు కూడా నల్లగానే ఉంటాయి.కడక్‌నాథ్ కోళ్ళలో కొలెస్టరాల్ తక్కువగా ఉండటం వల్ల హార్ట్, షుగర్ పేషెంట్ల ఈ కోళ్లను తిన్నడం ఆరోగ్యానికి మంచిది. ఈ కడక్‌నాథ్ కోళ్ళలో ఐరన్, ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. కడక్‌నాథ్ కోళ్లను తిన్నడం వల్ల శరీరానికి చాలా పోషకాలు లభిస్తాయి. అందువల్ల మార్కెట్లో ఈ కోళ్ళకి మంచి డిమాండ్ ఉంది.మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కడక్‌నాథ్ కోళ్లను ఎక్కువగా పెంచుతున్నారు. ఈ ప్రాంతాల్లో కోడక్‌నాథ్ కోళ్లను కాలీమాసీ అని అంటారు. ఈ రాష్ట్రాల్లో కోడక్‌నాథ్ కోళ్ళకి మంచి డిమాండ్ ఉండటంతో కృషి విజ్ఞాన కేంద్రాలు కడక్‌నాథ్ కోడి పిల్లలను అందిస్తుంది. ఈ కడక్‌నాథ్ కోళ్లు మధ్యప్రదేశ్‌లోని ఝబువా జిల్లాలో పుట్టడం వల్ల ఆ కడక్‌నాథ్ కోళ్లుకు జిఐ ట్యాగ్ కూడా ఇచ్చారు.

ఈ కడక్‌నాథ్ కోళ్ల వ్యాపారాన్ని మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాలు సబ్సిడీలు, పథకాలు ఇస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో కడక్‌నాథ్ కోళ్ల వ్యాపారానికి 53,000 పెట్టుబడి అవుతుంది. ఈ 53,000 పెట్టుబడిని ప్రభుత్వ అకౌంట్లో డిపాజిట్ చేస్తే, ప్రభుత్వమే 1000 కోడిపిల్లలు, 30 కోళ్ల జాలీ, 6 నెలల పాటు ఉచిత దాణాను ఇచ్చి టీకా, ఆరోగ్య సంరక్షణ బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకుంటుంది. ఈ కోళ్ల మార్కెటింగ్ కూడా ప్రభుత్వం సహాయం చేస్తుంది.

ఒక్క కడక్‌నాథ్ కోడిపిల్ల 70-100 రూపాయలు ఉంటుంది. ఈ కడక్‌నాథ్ కోడి గుడ్డు 20-30 అమ్ముతున్నారు.ఇతర రాష్ట్రలో 1000 కడక్‌నాథ్ కోడిపిల్లలతో వ్యాపారికి షెడ్ నిర్మించడానికి, కేజ్‌లల్లో పెంచడానికి, దాణా, ఇతర ఖర్చులు 4 లక్షలు వరకి పెట్టుబడి అవుతుంది. ఈ కడక్‌నాథ్ కోడిపిల్లలలు మూడు నాలుగు నెలల్లో అమ్ముకోవచ్చు.ఒక్క కడక్‌నాథ్ కోడి రెండు కిలోల వరకి పెరుగుతుంది. ఒక కిలో కడక్‌నాథ్ కోడి 1000-1200 వరకు మార్కెట్లో అమ్ముతున్నారు. ఈ కోళ్ల వ్యాపారం ఆన్లైన్ ద్వారా కూడా చేస్తున్నారు. ఆన్లైన్లో ఒక కోడి 800 వరకి అమ్ముతున్నారు. 1000 కోడి పిల్లలతో వ్యాపారం చేస్తే 9 లక్షల వరకి లాభాలు వస్తాయి.

# బీర సాగులో అద్భుతాలు.. లక్షల ఆదాయం.!



కూరగాయల సాగు, ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ నెంబర్ వన్. మన రైతులు ఎప్పటికప్పుడు అధునాతన పద్ధతులు, సంకరజాతి విత్తనాలు ఉపయోగిస్తూ కూరగాయల సాగులో అధిక దిగుబడులు సాధిస్తున్నారు. పూర్వ బీర సాగు చేసిన రైతులు నేలపై పాటించేవారు. ఆ విధానంలో పెద్దగా దిగుబడులు వచ్చేవి కావు. నేడు కొందరు రైతులు అడ్డ పందిరి విధానంలో బీర సాగు చేస్తూ లక్షల్లో సంపాదిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లా సోంపేట సమీపంలో మండపిల్లి గ్రామ రైతు పార్వతీశం బీర సాగులో అపార అనుభవం గడించారు. ఏటా మూడు పంటల బీర సాగు చేస్తూ ఆదర్శ రైతుగా నిలిచారు.

అడ్డ పందిరి విధానంలో అధిక దిగుబడులు

నెల రోజులు పాకిన మొక్కలను అడ్డ పందికి పాకిస్తారు. ముందుగా అవు కర్రలు వాటిని అల్లుతూ లంగరు వైరు చుట్టి వాటికి బీర మొక్కలను పాకిస్తున్నారు. తీవ్రమైన గాలులు వచ్చినా అడ్డ పందిరి పడిపోకుండా కట్ట కర్రలు ఉపయోగిస్తున్నారు. లంగరు తీగ కేజీ రూ.300 ఉంటుంది. 25 సెంట్ల భూమికి 5 కేజీలు అవసరం అవుతుంది. అంటే 25 సెంట్లకు రూ. 1500 ఖర్చవుతోంది. లావు తాడు మరో 5 కేజీలు అవసరం ఉంటుంది. నెల రోజులు నేలపైన పాకిన మొక్కలను లంగరు వైరుకు పాకిస్తున్నారు. దీని వల్ల దిగుబడులు బాగా పెరుగుతున్నాయి. కాయ కోయడం కూడా చాలా తేలిక. 75 రోజులకే బీర లో మంచి దిగుబడులు తీయవచ్చని పార్వతీశం తెలిపారు. పంట వేసిన రెండున్నర నెలల నుంచి ఆ తరవాత మూడు నెలల వరకు దిగుబడి వస్తుంది. ఇలా 105 రోజుల పాటు రోజు విడిచి రోజు బీర కాయల దిగుబడులు వస్తున్నట్టు రైతు పార్వతీసం వారి అనుభవాలను పంచుకున్నారు.

ఈస్ట్ కోస్ట్ కంపెనీకి చెందిన రామా అనే వెరైటీ బీరను సాగు చేసి ఎకరాకు రూ.2 లక్షల ఆదాయం తీస్తున్నారు. 25 సెంట్లలో రోజు మార్చి రోజు వంద కేజీల దిగుబడి వచ్చిందని రైతు తెలిపారు. కిలో రూ.40కి విక్రయించారు. 25 సెంట్లలో 30 క్వింటాళ్ల దిగుబడి సాధిస్తున్నారు. ఇలా సగటున కిలో రూ.30 ధర అనుకున్నా 25 సెంట్లలో రూ.90 వేల ఆదాయం సంపాదిస్తున్నారు.

సొరసాగులో రైతు దిట్ట

సొర, బెండ సాగుతో ఏటా రూ.2 లక్షలు సంపాదిస్తున్నారు.కేవలం 90 సెంట్ల భూమిలో మూడు రకాల కూరగాయలు సాగు చేస్తూ సంవత్సరం పొడవునా దిగుబడులు సాధిస్తున్నారు. ఏటా మూడు పంటలు, మూడు రకాల కూరగాయల సాగుతో ప్రతి రోజూ ఆదాయం వస్తోందని రైతు పార్వతీశం చెబుతున్నారు. పొలం వద్దకే వచ్చి వ్యాపారులు కొనుగోలు చేసి తీసుకెళుతున్నారని ఆయన చెప్పారు.

# సేంద్రియ వ్యవసాయంలో చెరుకు సాగు చేయడం ఎలా ?



నీటి సదుపాయం ఉన్న మెరక భూములు లేదా తోట భూములు అనువైనవి. తేమను పోషకాలను ఎక్కువగా నిలుపుకోలేని తెలికనేలలను సేంద్రియ పదార్థాలువేసి అభివృధి పరచి చెఱకు నాటు కోవాలి . సారహీనమైన, లోతు తక్కువ కలిగి నేల పైపోరా గట్టి పడే భూము లను లోతైన దుక్కిచేసి ఎకరాకు 1 టన్ను పొడిగా చేసిన వేరుసెనగ తొక్కలను లేక వారి ఊక వేసి అభివృద్ధి పరచుకోవాలి . పాల చౌడభూముల్లో చెఱకు నాటేటపుడు, ముందుగా లవణాలను మురుగు నీటి కలవ ద్వారా తిసివేయాలి. లవణ పరిమితి నేలలో సెంటి మీటరుకు 2 మీలీ మోస్ లకన్నా ఎక్కువ ఉండకూడదు. క్షారభుములకు జిప్సం వేసి అభివృధి పరచి నాటుకోవాలి రేగుర్ నేలలో నిజామాబాదు, చల్క భూముల్లో 45 సెం.మీ. వరకు లోతు దుక్కి చేస్తే వేళ్ళ వ్యాప్తి బాగా ఉంటుంది.

పూత పూయని చెరుక చిగురు భాగంగాని, 7-8 నెలల వయస్సు గల లేవడి తోటల చెరుకును గాని మూడు కళ్ళ ముచ్చెలుగా కొట్టి విత్తనంగా వాడాలి . లేవడి తోటలను పెంచేందుకు ముదురు తోగుల నుంచి సేకరించిన గడలను మొదలు, చివర 1/3 భాగాలకు తీసివేసి మూడు కళ్ళ ముచ్చెలుగా చేసి, వేడి నీటిలో 52 సెల్సియస్ వద్ద 30 నిముషాలు లేదా తేమతో మిళితమైన వేడి గాలి 54 సెల్సియస్ వద్ద 4 గంటలు విత్తన శుద్ధి చేయాలి . వేడి నీటి విత్తన శుద్ధి ద్వారా కాటుక, గడ్డిదుబ్బ, ఆకుమాడు తేగుళ్ళను అరికట్టవచ్చు.

%కోస్తా ఆంధ్రాలో జనవరి %--% మార్చి మాసాల్లో, తెలంగాణాలోని ఎక్సాలి పంటను డిసంబర్ జనవరిలో ఆడాల్సి ఆగష్టు, సెప్టెంబర్లోను, రాయలసీమ ప్రాంతంలో జనవరి, ఫెబ్రవరిలోను నాటుకోవచ్చు. ముందుగా ఆడుటకు నవంబరు, జనవరి , మధ్యకాలంలో ఆడుటకు ఫెబ్రవరి %--% మార్చి, ఆలస్యంగా ఆడుటకు మార్చి లో అనువైన రకా నేలను 25-30 సెం .మీ లోతు వరకు ఇనుప నాగలితో దున్ని మెత్తటి దుక్కి చేయాలి 4-6 వారాలకు ముందు ఎకరాకు 10 టన్నుల పశువుల ఎరువు లేదా 5 టన్నుల బాగా ఆరిన పొడి ఫిల్టర్ మడ్డి వేసి కలియ దున్నాలి. చదును చేసిన తరవాత కాలువలను, బోదెలను రిడ్జర్ లేదా రెక్కల నాగలితో వేసుకోవాలి. కాలువ వెడల్పు 30 సెం .మీ లోతు 20 సెం మీ వుండాలి . చాళ్ళ మధ్య స్వల్పకాలిక 80 సెం .మీ మధ్యకాలిక రకాలకు 90 సెం .మీ ఆలస్యంగా వర్షాధారంగా నాటే చెఱకు కు 60 సెం.మీ ఎడం ఉండాలి.

పచ్చిరొట్ట ఎరువులు:

పొలంలో పైరు లేనపుడు పచ్చిరొట్ట పైర్లు జనుము, జీలుగ, పిల్లి పెసర పెంచుకొని 50 శాతము పుత దసలో ఉన్నపుడు భూమిలో కలియ దున్నాలి.

సేంద్రియ ఎరువులు:

4-6 వారాలకు ముందు ఎకరాకు 10 టన్నుల పశువుల ఎరువు లేదా 5 టన్నుల బాగా ఆరిన పొడి ఫిల్టర్ మడ్డి వేసి కలియ దున్నాలి. నత్రజని నందించే జీవన ఎరువులైన అజటోబాక్టర్ 2 కిలోలు ఎకరాకు లేదా అజోస్పైరిల్లం 4 కిలోలు ఎకరాకు 500 కిలోల పశువుల ఎరువులో కలిపి 2 దఫాలుగా నాటిన మూడవ రోజున సగభాగం నాటిన 45 వ రోజున మిగిలిన సగభాగాన్ని వేసుకోన్నట్లితే నత్రజని ఎరువుల్లో షుమారు 25 శాతం వరకు తగ్గించుకోవచ్చు. అలాగే ఎకరాకు 4 కిలోల ఫాస్ఫో బాక్టీరియా ముచ్చెలు నాటిన తరువాత ఆరవ రోజున జివ తడి ఇచ్చేముందు వేసుకుంటే భాస్వరపు ఎరువుల్లో షుమారు 25 శాతం వరకు ఆదా చేయవచ్చు.

పంట మొదటి నాలుగు నెలల్లో బాల్యదశ ఆరు రోజులకొకసారి, పక్వదశలో నవంబరు నుండి చెఱకు నరికే వరకు మూడు వారాలకొకసారి నీరు పెట్టాలి. బిందు సేద్యపద్ధతి అవలంభించడం వలన పరిమిత నీటి వనరులను పొదుపుగా వాడుకోవచ్చును జంట పాళ్ళ పద్ధతిలో 2.5లి3.5 చెరుకు సాగు చేసినప్పుడు, బిందు సేద్యపద్ధతి లో ఖర్చును తగిన్చుకోవచ్చును. నీటి ఎద్దడి పరిస్థితుల్లో చెరుకు నాటిన 3 వ రోజు ఎకరాకు 1.25 టన్నుల చొప్పున చెత్త కప్పటం ద్వారా భూమిలోని తేమ త్వరగా కోల్పోకుండా నివారించడంలో బాటు కలుపు, పీక పురుగుల ఉదృతి తగ్గించవచ్చు . ఈ యూరియా, మ్యురేట్ ఆఫ్ పోటాష్ 2.5 శాతాన్ని పైరు మీద పిచికారి చేయాలి . చెరువుల క్రింద వర్షాధారంగా సాగుచేసినపుడు, చెఱకు తోటకు బాల్య దశలో మొదటి తడిపెట్టిన 30 రోజులకు రెండవ తడిని పెట్టడం మంచిది వర్షాకాలంలో తోటల్లో నీరు నిల్వకుండా చూడాలి. మురుగునీటి కాల్వల ద్వారా గాని, నత్తగుల్ల లేదా ఆర్కిమెడిస్ సు ద్వారా నీటిని త్వరగా తీసివేయాలి. సాగునిటిలో లవణాల సాంద్రత అధికంగా ఉన్నపుడు 2 మి.ల్లీ మోస్లు సెం.మీ.కు, సోడియం కార్బోనేట్ అవశేషం లీటరు కు 5 మి.ల్లీ ఈక్వివలెంట్ల కన్నా అధికంగా ఉన్నపుడు పంచదార దిగుబడులు రసనాణ్యత తగ్గుతాయి.

# పబీబెన్.కామ్




షార్క్ ట్యాంక్.. సోనీ లివ్‌లో టెలికాస్ట్ అవుతున్న ఓ ఆంత్రప్రెన్యూర్‌షిప్ ప్రోగ్రామ్. ఐఐటీలు, ఐఐఎమ్‌ల పట్టభద్రులు ఆ వేదిక మీద బిజినెస్ ఐడియాలను పంచుకుంటారు. తమ ప్రణాళికలు వివరిస్తారు. అంకెల మంత్రమేసి ఇన్వెస్టర్లను ఆకర్షిస్తారు. పబీబెన్‌లాంటి మహిళలు అక్కడి దాకా రావడం అరుదు. పబీబెన్.. నిరక్షరాస్యురాలు. గుజరాత్, కచ్ ప్రాంతంలోని ఓ మారుమూల పల్లెలో పుట్టింది. పేదరికం మధ్య పెరిగింది. పశువులు మేపేందుకు వెళ్లేది. వెళ్తూ వెళ్తూ కాలక్షేపానికి ఎంబ్రాయిడరీ సామగ్రి తీసుకెళ్లేది. బట్టల మీదే కాదు, అలంకరణ వస్తువుల మీదా ముచ్చటగా ఎంబ్రాయిడరీ చేయగలదు తను. నీలేశ్ థాపర్ అనే వ్యాపారవేత్తకు పబీబెన్ పనితనం గురించి తెలిసింది. తనే చొరవ తీసుకుని ఆమెతో ఓ కంపెనీ పెట్టించాడు. ఇప్పుడు ఆ సంస్థలో యాభైమంది ఎంబ్రాయిడరీ నిపుణులు ఉన్నారు. షార్క్ ట్యాంక్ వేదికపై.. పబీబెన్ ఆలోచనలు నచ్చి యాభై లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టారు ఓ ఇన్వెస్టర్. ప్రస్తుతం పబీబెన్.కామ్ వార్షిక టర్నోవర్ రూ. రెండు కోట్లు. 'సిగ్గు పడకండి. మొహమాటం వద్దు. భయపడొద్దు. మీ కలల్ని నిజం చేసుకోండి' అని తోటి మహిళలకు సలహా ఇస్తారు పబీబెన్.

# ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ ఎందుకొస్తుంది?

# ఇది అంత ప్రమాదమా?

**గర్భధారణ అనే ప్రక్రియ.. అండంతో శుక్రకణం కలిశాక, అది పిండంగా ఏర్పడ్డ సమయం నుంచి మొదలవుతుంది. అండంతో శుక్రకణం కలవడాన్ని 'ఫలదీకరణ' అంటారు. ఫలదీకరణ జరిగాక ఏర్పడ్డ పిండం గర్భసంచిలో పెరగాలి. కానీ, కొన్ని సందర్భాల్లో గర్భసంచిలో కాకుండా.. దాని పరిసరాల్లో పిండం పెరగడాన్ని 'ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ' అంటారు. అండాశయం (ఓవరీస్) నుంచి అండాన్ని గర్భసంచిలోకి వచ్చేలా తోడ్పడే ట్యూబ్స్‌ను 'ఫెలోపియన్ ట్యూబ్స్' అంటారు. కొన్ని సందర్భాల్లో పిండం గర్భసంచిలో బదులు ఈ ఫెలోపియన్ ట్యూబుల్లో పెరగడంతోపాటు ఒక్కోసారి అండాశయాల్లో (ఓవరీస్), కాస్తంత కిందికి వస్తే గర్భాశయ ముఖద్వారంలో.. ఒక్కోసారి కడుపులో కూడా పెరగవచ్చు. ఈ సమస్యనే 'ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ'గా వ్యవహరిస్తారు.**



ఇలాంటి సందర్భాల్లో సాధారణ గర్భధారణలోలా పిండం ఏర్పడటం, ఆ తర్వాత అది శిశువుగా రూపొందే ప్రక్రియ జరగదు. ఫలితంగా ఆ పిండంలో మనుగడ కొరవడుతుంది. అంతేకాదు.. ఒక్కోసారి అరుదుగా తల్లిలో రక్తస్రావానికి కారణమై, ఆమెకు కూడా ముప్పు తెచ్చిపెడుతుంది.

**లక్షణాలు :**

ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీలో మొదట్లో ఎలాంటి లక్షణాలూ కనిపించవు. అయితే కొంతమందిలో గర్భధారణలో కనిపించినట్టే పీరియడ్స్ ఆగిపోవడం, వికారం, వాంతులు కనిపిస్తాయి. అంతేకాదు.. మామూలుగా తమకు తాముగా చేసుకునే ప్రెగ్నెన్సీ పరీక్షల్లోనూ ఫలితాలు 'పాజిటివ్' అని వస్తాయి. అయితే, మామూలుగా పిండం ఎదుగుదల గర్భసంచిలో మాత్రమే ఉంటుంది. కానీ, ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీలో పిండం ఎక్కడో గర్భసంచి బయట ఏర్పడుతుంది. కాబట్టి, పిండం ఎదుగుదల నార్మల్‌గా ఉండదు.

ఎప్పుడు అనుమానించాలి? డాక్టర్‌ను ఎప్పుడు సంప్రదించాలి అంటే?

- ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీగా అనుమానించడానికి తోడ్పడే కొన్ని లక్షణాలు ఇలా వ్యక్తమవుతాయి.
- తొలిదశల్లో యోని నుంచి రక్తస్రావం కావడం, పొత్తికడుపులో నొప్పి రావడం ద్వారా ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీగా అనుమానించాలి.
- తల తేలికైపోయిన ఫీలింగ్‌తోపాటు స్పృహ తప్పవచ్చు.
- భుజం నొప్పి కూడా కనిపించవచ్చు.
- ఈ లక్షణాలు కనిపిస్తే తక్షణం డాక్టర్‌ను కలవాలి.

**ఎవరెవరిలో ముప్పు ఉంటుందంటే?**

- మొదట ఒకసారి ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ వచ్చి ఉన్నవాళ్లలో మరోసారి కూడా వచ్చే అవకాశముంది.
- జీవిత భాగస్వామి నుంచి గనేరియా, క్లమీడియా వంటి కొన్ని లైంగిక సంబంధిత ఇన్ఫెక్షన్లు సోకిన మహిళల్లో ఈ ముప్పు కనిపించవచ్చు.
- సంతాన సాఫల్యత కోసం చికిత్సలు తీసుకుంటున్నవారిలో.
- ఫెలోపియన్ ట్యూబుల్లో లోపాలుండి, వాటిని సరిదిద్దేందుకు శస్త్రచికిత్స తీసుకున్నవారిలో.
- పొగతాగే అలవాటు ఉన్న మహిళల్లో ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీకి అవకాశాలు ఎక్కువ.

**ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ కాంప్లికేషన్లు**

ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ చాలావరకు ఫెలోపియన్ ట్యూబుల్లో పెరుగుతుంది. ఆ పెరుగుదలకు తగినట్లుగా సాగలేక ట్యూబులు గాయపడవచ్చు. ఫలితంగా గాయపడ్డ ట్యూబుల్లోంచి తీవ్రమైన రక్తస్రావం అవుతుంది. ఇలా ఆగకుండా అయ్యే రక్తస్రావంతో ఒక్కోసారి తల్లి ప్రాణానికే ముప్పు రావచ్చు.

**నివారణ**

- పొగతాగే అలవాటుకు పూర్తిగా దూరంగా ఉండటం. ఇది ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ నివారణకే కాదు.. అనేక ఇతర అనారోగ్యాలనూ నివారిస్తుంది.
- లైంగిక సంబంధాల వల్ల సంక్రమించే వ్యాధులను నిర్ధారించడం
- ముందస్తుగా చేసే నిర్ధారణ మరియు చికిత్స ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీలో చాలా ముఖ్యం.

# సక్సెస్ లోడింగ్!





తయారీ రంగంలో ఇప్పటికీ పురుషులదే పెత్తనం. అందులోనూ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో మగవారిదే ఆధిపత్యం. ఈ రెండు పరిమితులనూ అధిగమించి.. అమెరికా మాన్యుఫ్యాక్చరింగ్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రతిష్ఠాత్మకమైన పురస్కారాన్ని అందుకున్నారు రష్మి వడ్లకొండ.

మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నాలజీలో మహిళలు ఉన్నత శిఖరాలను అధిరోహించే రోజు ఎంతో దూరం లేదంటారు రష్మి వడ్లకొండ. ఈ యువతి వృత్తిరీత్యా మెకానికల్ ఇంజినీర్. ఉత్పాదక రంగంలో తమదైన ప్రతిభ కనబరుస్తూ.. నూతన ఆవిష్కరణలకు ప్రాణం పోస్తున్న మహిళలకు అమెరికాలోని ద మాన్యుఫ్యాక్చరింగ్ ఇన్‌స్టిట్యూట్ ఏటా 'ఉమెన్ మేక్' అవార్డులను అందజేస్తుంది. తాజాగా ఐర్లాండ్ వేదికగా జరిగిన సదస్సులో ఈ ఏడాదికిగాను ఆ పురస్కారం సాధించి ఎమర్జింగ్ లీడర్‌గా నిలిచారు రష్మి.

ఐర్లాండ్ రాజధాని డబ్లిన్ కేంద్రంగా పనిచేస్తున్న ట్రేన్ టెక్నాలజీస్‌లో రష్మి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. త్రీడీ ప్రింటింగ్‌లో ఆ సంస్థకు తను సాంకేతిక సలహాదారు. దాంతోపాటే, క్యాంపస్ నుంచి అప్పుడే బయటికొచ్చిన యువ ఇంజినీర్లకూ దిశానిర్దేశం చేస్తున్నారు. ఉమెన్ ఇన్ మాన్యుఫ్యాక్చరింగ్ (డబ్ల్యూఐఎమ్) అసోసియేషన్ సౌత్ కరోలినా చాప్టర్‌కు వైస్ చైర్‌గానూ వ్యవహరిస్తున్నారు. ఇంటర్నల్ స్టీరింగ్ కమిటీ సభ్యురాలిగా.. ఈ రంగంలోకి వచ్చే మహిళలను ప్రోత్సహిస్తున్నారు. పట్టుదలతో పనిచేస్తే పురుషులతో పోటీపడటం అసాధ్యం కాదని భరోసా ఇస్తారామె. రష్మి నాయకత్వ ప్రతిభను ట్రేన్ టెక్నాలజీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మైరీడ్ మాగ్ననెర్ కొనియాడారు కూడా.

**పక్కా హైదరాబాదీ**

రష్మి నేపథ్యమంతా హైదరాబాద్ చుట్టూనే తిరుగుతుంది. ఇక్కడే పుట్టిపెరిగారామె. ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్‌లో మెకానికల్ ఇంజినీరింగ్ చేశారు. కొంతకాలం క్యాంపస్‌లోనే రీసెర్చ్ అసిస్టెంట్‌గా చేశారు. తర్వాత సైయెంట్ టెక్నాలజీస్‌లో ఏడాదిపాటు ఉద్యోగం చేశారు. అనంతరం అమెరికా వెళ్లి నార్త్ కరోలినా స్టేట్ యూనివర్సిటీలో ఎంఎస్ చదివారు. 'ఓ కొత్త వస్తువుకు రూపం ఇవ్వడం అనేది.. ఓ జీవికి ప్రాణం పోసినంత గొప్ప పని. బాల్యం నుంచీ నన్ను కొత్తకొత్త ఆవిష్కరణలు ఆకట్టుకునేవి. భిన్నంగా ఆలోచించేలా ప్రేరేపించేవి. వైద్యం, సాహిత్యం, రాజకీయం.. ఇలా అన్ని రంగాల్లో మహిళలు రోల్ మోడల్‌గా ఉన్నారే? ఇక్కడ మాత్రం ఎందుకులేరనే ప్రశ్న వెంటాడేది. అదే నాతో మెకానికల్ ఇంజినీరింగ్ వైపు అడుగులు వేయించింది' అంటారు రష్మి.

కూతురి తపనను కన్నవారూ అర్థం చేసుకున్నారు. తమవంతుగా ప్రోత్సహించారు. సివిల్, మెకానికల్, ట్రిపుల్-ఈ వంటి కోర్సులలో యువతులకు పెద్దగా ప్రాధాన్యం ఉండదు. తను చదువుకునే రోజుల్లోనూ అంతే. క్లాస్‌రూమ్‌లో అమ్మాయిల సంఖ్య పదిహేను లోపే. మాస్టర్స్ చదువుతున్న రోజుల్లోనూ అదే పరిస్థితి. పదిమంది విద్యార్థులు ఉంటే.. తానొక్కతే అమ్మాయి. అసలే క్లిష్టమైన సబ్జెక్ట్, దానికితోడు ఒంటరిననే భావన. అన్నీ వదిలేసి ఇంటికి రావాలనే ఆలోచన వచ్చేదట. అదీ తాత్కాలికమే. అంతలోనే గుండెనిండా ఆత్మవిశ్వాసం నింపుకొనేవారామె. మెటల్ ఎడెటివ్ మాన్యుఫ్యాక్చరింగ్‌లో లోతైన అధ్యయనం చేశారు.

మాస్టర్స్ తర్వాత ట్రేన్ టెక్నాలజీస్‌లో ఉద్యోగం రష్మి జీవితంలో ఓ మలుపు. ఓ మామూలు ఇంజినీర్‌గా కెరీర్ ప్రారంభించి.. కంపెనీకి అవసరమైన సాంకేతికతను అందించే స్థాయికి చేరుకున్నారు. వివక్షకు తావులేకుండా మహిళలకు అవకాశాలు కల్పిస్తే కంపెనీలైనా, కుటుంబాలైనా వృద్ధి చెందుతాయి. అప్పుడే, మహిళల సత్తా వెలుగులోకి వస్తుంది. అమెరికాలో, భారత్‌లో.. ఈ విషయంలో జరగాల్సింది చాలా ఉంది' అంటారు రష్మి ఆశావాదం ప్రతిధ్వనించేలా. అవును. తను చెప్పినట్టు.. ముందుంది మంచికాలం.

**తనవైన అభిరుచులు**

'రష్మికి యోగా అంటే ప్రాణం. 'ఆరోగ్యకరమైన శరీరం, ఆరోగ్యకరమైన మనసు యోగాతోనే సాధ్యం' అంటారామె. తను ఫ్యాషన్ ప్రేమికురాలు. ట్రెండ్స్‌ను ఇష్టపడతారు. కొత్త ధోరణులను సాధికారికంగా విశ్లేషించగలరు కూడా. అప్పుడప్పుడూ ర్యాంప్ మీద మెరుపులు మెరిపిస్తారు. 'రేపటి తరం కోసం.. అందులోనూ మహిళల కోసం తయారీ రంగానికి సువిశాలమైన మార్గాన్ని సిద్ధం చేద్దాం' అంటూ పిలుపునిస్తారు రష్మి.

# పాదాల్లో పగుళ్లు వేధిస్తున్నాయా.. అయితే

# ఈ చిట్కాలు మీ కోసమే



అందంగా కనిపించడం కోసం చాలా మంది ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. మెరిసే చర్మం కోసం క్రీములు, లోషన్‌లు రుద్దుతుంటారు. హెయిర్ కటింగ్‌లో, వస్త్రధారణలో చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. కానీ పాదాల సంరక్షణను మాత్రం గాలికి వదిలేస్తుంటారు. కానీ, సుతిమెత్తగా ఉండాల్సిన పాదాలలో పగుళ్లు వస్తే తీవ్రంగా బాధిస్తాయి. అయితే, కొన్ని చిన్నచిన్న చిట్కాలు పాటించడం ద్వారా సమస్య నుంచి సులువుగా బయటపడవచ్చు. మరి ఆ చిట్కాలు ఏంటో చూద్దామా..?

**పాద సంరక్షణకు చిట్కాలు..**

1. నోటి శుభ్రత కోసం ఉపయోగించే మౌత్‌వాష్ పౌడర్ చర్మానికి తేమను అందిస్తుంది. ఒక వెడల్పాటి బకెట్‌లో కొంచెం మౌత్‌వాష్ పౌడర్, నీళ్లు కలిపి అందులో పాదాలను 15 నిమిషాలపాటు ఉంచాలి. తర్వాత వేరే నీళ్లతో పాదాలను శుభ్రం చేసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది.

2. యాంటీ మైక్రోబయల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలున్న తేనె పగిలిన పాదాలకు చక్కని మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. పాదాలకు పగుళ్లు ఉన్నచోట కొద్దిగా తేనె రాసుకొని అరగంట తర్వాత శుభ్రం చేసుకోవాలి. ఇలా రోజూ చేస్తే పాదాలకు నిగారింపు వస్తుంది.

3. కొబ్బరి నూనె కూడా పొడి చర్మానికి తేమను అందించి తాజాగా మారుస్తుంది. రాత్రిపూట నిద్రపోయే ముందు పాదాలకు కొబ్బరి నూనె రాసుకుంటే పగుళ్ల బాధ తగ్గుతుంది.

4. సాధారణంగా ఫంగల్ ఇన్‌ఫెక్షన్‌ల వల్ల కూడా పాదాల్లో పగుళ్లు వస్తాయి. అలాంటప్పుడు వెనిగర్ కలిపిన నీటిలో పాదాలను కొద్దిసేపు ఉంచితే పగుళ్లు తగ్గి ఉపశమనం లభిస్తుంది.

5. అదేవిధంగా పగిలిన పాదాలకు ఓట్‌మీల్, పాల మిశ్రమం కూడా మంచి ఔషధంగా పనిచేస్తుంది. ప్రతివారం ఈ మిశ్రమాన్ని పాదాలకు రాసుకుంటే పగుళ్లు మాయమవుతాయి.